# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 288

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | మంగళవారం 22, ఏప్రిల్ 2025




# దశాబ్దంన్నరకు..

## గెలిచిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## 2009 నుంచి చెన్నమనేనిపై న్యాయపోరాటం

## 30 లక్షల జరిమానా చెల్లించిన రమేష్.. సర్వత్రా చర్చ

దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ రాజకీయాలు మరోమారు రాష్ట్రవ్యాప్తంగా ఆకర్షించాయి. ఒకటి కాదు రెండు కాదు దాదాపు దశాబ్దంన్నర కాలంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న న్యాయ పోరాటం ఎట్టకేలకు పరిష్కారం కావడం.. ఆయనకు న్యాయం లభించడం ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో సంచలనంగా మారింది. 2009లో గెలుపొందిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పౌరసత్వంపై ఆది శ్రీనివాస్ నాటి నుంచి అలుపెరగని పోరాటం చేస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించి .. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి చివరకు విజయం సాధించారు. తాజాగా ఇటీవలే హైకోర్టు చెన్నమనేని రమేష్ బాబు పౌరసత్వం చెల్లదని తీర్పునిస్తూ 30 లక్షల జరిమానాను విధించగా.. అందులో 25 లక్షల రూపాయల చెక్కును బాధితుడైన ఆది శ్రీనివాస్ కు సోమవారం రమేష్ బాబు న్యాయవాదులు అందించడం ఆసక్తిని రేపుతోంది.



వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో చెన్నమనేని రమేష్ బాబు, ఆది శ్రీనివాస్ మధ్య 2009 నుంచి ప్రత్యర్థులుగా తలపడుతూనే మరోవైపు న్యాయ పోరాటం కొనసాగుతోంది. టీడీపీ నుంచి 2009లో చెన్నమనేని రమేష్ బాబు గెలుపొందారు. అయితే అప్పటికే జర్మనీ పౌరసత్వం కూడా కలిగి ఉన్న రమేష్ బాబు భారత పౌరుడు కాదని.. అయినా కూడా చట్టాలను మోసగించి ఎన్నికల్లో పోటీ చేసినందున ఆయనను అనర్హుడిగా ప్రకటించాలంటూ ఆది శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించారు. 2010, 2014, 2018లో కూడా చెన్నమనేని రమేష్ బాబు బీఆర్ఎస్ పక్షాన ఎమ్మెల్యేగా గెలుపొందుతూ వస్తుండగా.. మరోవైపు న్యాయస్థానాల్లో ఈ కేసు కొనసాగుతూనే ఉన్నది. ఆది శ్రీనివాస్ న్యాయ పోరాటం కారణంగా 2019లో కేంద్ర ప్రభుత్వం చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

### తీవ్రంగా నష్టపోయిన ఆది..

ఒక గ్రామ సర్పంచు పదవికి పోటీ చేయాలంటేనే ఆస్తులు తాకట్టు పెట్టాల్సి వస్తున్న రోజుల్లో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగుసార్లు పోటీ చేయడం ఒక వంతైతే .. మరోవైపు గల్లీ నుంచి ఢిల్లీ వరకు కోర్టులు, అధికారుల చుట్టూ తిరిగి వారిని ఒప్పించడానికి అవసరమైన పత్రాలను సమకూర్చడానికి ఆది శ్రీనివాస్ పడిన శ్రమ అంతా ఇంతా కాదు. ఇంటా బయటా మద్దతు లభించకపోయినా కూడా ఏ మాత్రం వెరవకుండా ఆది శ్రీనివాస్ తన న్యాయ పోరాటాన్ని ఏ మాత్రం సడలించలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి అనేక రకాల ఒత్తిళ్ళు కూడా వచ్చాయి. అయినా కూడా చలించకుండా తన పోరాటాన్ని కొనసాగిస్తూ వచ్చారు. దశాబ్దంన్నర తర్వాత తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టగలిగిన ఆది శ్రీనివాస్ గడిచిన నాలుగు ఎన్నికల్లో ప్రత్యర్థి అనైతిక విజయం కారణంగా తీవ్రంగా నష్టపోయారనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. మధ్య తరగతికుటుంబానికి చెందిన ఆది శ్రీనివాస్ దశాబ్దంన్నర రాజకీయ, న్యాయ పోరాటం ఫలితంగా ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. అంగబలం, అర్థబలం పుష్కలంగా ఉండటం వల్లే ప్రతీసారి చెన్నమనేని రమేష్ బాబు ప్రతీసారి గెలుపొందుతూ రాగా.. ఈసారి మాత్రం ప్రజలు ఆది శ్రీనివాస్ పట్ల చూపిన సానుభూతి, పోరాట పటిమకు మద్దతునివ్వడంతో తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టగలిగారు.

2



4

# అంబేద్కర్.. మనందరికీ దేవుడు

- దళితులకే పరిమితం చేయడం సరికాదు
- ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం
- అంబేద్కర్ చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలకు అభ్యంతరం చెప్పిన పార్టీ కాంగ్రెస్
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

భారతదేశ చరిత్రలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎదుర్కొన్న అవమానాలు మరెవరూ ఎదుర్కోలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, అడుగడుగు నా హేళనకు గురైన వాటినే సోపానాలుగా చేసుకుంటూ అనుకున్న లక్ష్యానికి చేరుకోవడంతోపాటు తన చదువునంతా సమాజ శ్రేయస్సుకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ధారపోసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న సమస్య, అవమానాలు ఎదురైతే లక్ష్య సాధన నుండి పక్కకు తప్పుకుంటున్న నేటి తరానికి అంబేద్కర్ జీవితమే స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ ను దళిత జాతికే పరిమితం చేయాలని కాంగ్రెస్ కుట్ర చేసిందన్నారు. నిజానికి భరత జాతికి అంబేద్కర్ దేవుడని అభివర్ణించారు. ఆ మహనీయుడి చరిత్రను నేటి తరానికి తెలియజేసేందుకే సామాజిక సమరసత దినోత్సవాల పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు.



3

# పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం

**చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**

**చొప్పదండి, ఎలగందల్ టైమ్స్:** ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం గంగాధర మండల కేంద్రంలోని స్థానిక ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి హాజరయ్యారు.



## అంగన్వాడీలో పోషణ్ పక్వాడ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా ఐ.సి.డి.ఎస్ కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని లక్ష్మీ నగర్ అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్, మెప్మా ఆధ్వర్యంలో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ మాట్లాడుతూ పోషణ పక్వాడ కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పిల్లలు వయసుకు తగిన బరువు, బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన  కలిగే నష్టాల గురించి తెలియజేశారు. అలాగే గర్భిణీలు సాధారణ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు శిశువులకు ముర్రుపాలు తాగించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రీస్కూల్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ సతీష్, స్వప్న, ప్రియాంక, ఆర్పీ విజయ, స్వప్న, అంజలి, అంగన్వాడి టీచర్ మెంగని పద్మ, విజయ, సమైక్య సంఘాల సభ్యులు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని,  కార్మిక సంక్షేమమును పూర్తిగా విస్మరించిందని భారతీయ మజ్దూర్ సంఘ్ (తెలంగాణ కన్స్ట్రక్షన్స్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.మోహన్ రెడ్డి విమర్శించారు. కరీంనగర్ లో జరిగిన బి ఎం ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కార్మిక శాఖకు మంత్రి లేదని ఎద్దేవా చేశారు.కార్మిక శాఖ అధికారుల ఇష్టారాజ్యమైందని ఆరోపించారు.భవన నిర్మాణ కార్మికులకు చెందవలసిన నిధులను పక్కదారి పట్టించేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన ఆరోపించారు.కార్మికులకు కొత్త రూల్స్ పెట్టి లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, ఈ విషయంలో  కార్మిక శాఖ అధికారులు తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. సంవత్సరం కాలంగా బోర్డు నుంచి అందాల్సిన పథకాల రూపాయలు అందట్లేవని వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.15 సంవత్సరాల నుండి కార్మికులకు కనీస వేతనం పెంపుకు నోచుకోవట్లేదని, ప్రభుత్వాలు కాలయాపన చేస్తూ కార్మికుల కడుపు కొడుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ,బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్, ప్రదీప్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కరీంనగర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పసుల శ్రావణ్, తోర్తి శ్రీనివాస్, మోగిలిపాలెం తిరుపతి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దంన్నరకు..

- గెలిచిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- 2009 నుంచి చెన్నమనేనిపై న్యాయపోరాటం
- 30 లక్షల జరిమానా చెల్లించిన రమేష్
- సర్వత్రా చర్చ

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ రాజకీయాలు మరోమారు రాష్ట్రవ్యాప్తంగా ఆకర్షించాయి. ఒకటి కాదు రెండు కాదు దాదాపు దశాబ్దంన్నర కాలంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేస్తున్న న్యాయ పోరాటం ఎట్టకేలకు పరిష్కారం కావడం.. ఆయనకు న్యాయం లభించడం ఇప్పుడు ఉమ్మడి జిల్లాలో సంచలనంగా మారింది. 2009లో గెలుపొందిన ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పౌరసత్వంపై ఆది శ్రీనివాస్ నాటి నుంచి అలుపెరగని పోరాటం చేస్తూ న్యాయస్థానాలను ఆశ్రయించి .. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి చివరకు విజయం సాధించారు. తాజాగా ఇటీవలే హైకోర్టు చెన్నమనేని రమేష్ బాబు పౌరసత్వం చెల్లదని తీర్పునిస్తూ 30 లక్షల జరిమానాను విధించగా.. అందులో 25 లక్షల రూపాయల చెక్కును బాధితుడైన ఆది శ్రీనివాస్‌కు సోమవారం రమేష్ బాబు న్యాయవాదులు అందించడం ఆసక్తిని రేపుతోంది. వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గంలో చెన్నమనేని రమేష్ బాబు, ఆది శ్రీనివాస్ మధ్య 2009 నుంచి ప్రత్యర్థులుగా తలపడుతూనే మరోవైపు న్యాయ పోరాటం కొనసాగుతోంది. టీడీపీ నుంచి 2009లో చెన్నమనేని రమేష్ బాబు గెలుపొందారు. అయితే అప్పటికే జర్మనీ పౌరసత్వం కూడా కలిగి ఉన్న రమేష్ బాబు భారత పౌరుడు కాదని.. అయినా కూడా చట్టాలను మోసగించి ఎన్నికల్లో పోటీ చేసినందున ఆయనను అనర్హుడిగా ప్రకటించాలంటూ ఆది శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించారు. 2010, 2014, 2018లో కూడా చెన్నమనేని రమేష్ బాబు బీఆర్ఎస్ పక్షాన ఎమ్మెల్యేగా గెలుపొందుతూ వస్తుండగా.. మరోవైపు న్యాయస్థానాల్లో ఈ కేసు కొనసాగుతూనే ఉన్నది. ఆది శ్రీనివాస్ న్యాయ పోరాటం కారణంగా 2019లో కేంద్ర ప్రభుత్వం చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయడం రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది.

### హైకోర్టుకు చెన్నమనేని..

భారత పౌరసత్వాన్ని కేంద్రం రద్దు చేయడాన్ని వ్యతిరేకిస్తూ చెన్నమనేని రమేష్ బాబు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై ఐదేళ్ళ పాటు విచారణ జరిగింది. కేసును అన్ని కోణాల్లో పరిశీలించి అన్ని ఆధారాలపై సమగ్ర విచారణ జరిపిన నేపథ్యంలో గత ఏడాది డిసెంబర్ 9న మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ కు వ్యతిరేకంగా సంచలన తీర్పునిచ్చింది. చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదని, జర్మన్ పౌరుడని తేల్చి చెప్పింది. తప్పుడు పత్రాలతో అధికారులు, న్యాయస్థానాలను 15 ఏళ్ల పాటు తప్పుదోవ పట్టించారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చెన్నమనేని భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించిన హైకోర్టు చెన్నమనేని కి  30 లక్షలు చెల్లించాలని తీర్పు ఇచ్చింది. ఈ 30 లక్షల్లో పిటిషనర్ ఆది శ్రీనివాస్ కు 25 లక్షల రూపాయలు, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ కి 5 లక్షలు చెల్లించాలని ఆదేశించగా.. సోమవారం రమేష్ బాబు న్యాయవాదులు 25 లక్షల రూపాయల చెక్కును ఆది శ్రీనివాస్‌కు అందజేశారు.



### తీవ్రంగా నష్టపోయిన ఆది..

ఒక గ్రామ సర్పంచు పదవికి పోటీ చేయాలంటేనే ఆస్తులు తాకట్టు పెట్టాల్సి వస్తున్న రోజుల్లో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా నాలుగుసార్లు పోటీ చేయడం ఒక వంతైతే .. మరోవైపు గల్లీ నుంచి ఢిల్లీ వరకు కోర్టులు, అధికారుల చుట్టూ తిరిగి వారిని ఒప్పించడానికి అవసరమైన పత్రాలను సమకూర్చడానికి ఆది శ్రీనివాస్ పడిన శ్రమ అంతా ఇంతా కాదు. ఇంటా బయటా మద్దతు లభించకపోయినా కూడా ఏ మాత్రం వెరవకుండా ఆది శ్రీనివాస్ తన న్యాయ పోరాటాన్ని ఏ మాత్రం సడలించలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి అనేక రకాల ఒత్తిళ్ళు కూడా వచ్చాయి. అయినా కూడా చలించకుండా తన పోరాటాన్ని కొనసాగిస్తూ వచ్చారు. దశాబ్దంన్నర తర్వాత తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టగలిగిన ఆది శ్రీనివాస్ గడిచిన నాలుగు ఎన్నికల్లో ప్రత్యర్థి అనైతిక విజయం కారణంగా తీవ్రంగా నష్టపోయారనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది. మధ్య తరగతికుటుంబానికి చెందిన ఆది శ్రీనివాస్ దశాబ్దంన్నర రాజకీయ, న్యాయ పోరాటం ఫలితంగా ఆర్థికంగా తీవ్రంగా దెబ్బతిన్నారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. అంగబలం, అర్థబలం పుష్కలంగా ఉండటం వల్లే ప్రతీసారి చెన్నమనేని రమేష్ బాబు ప్రతీసారి గెలుపొందుతూ రాగా.. ఈసారి మాత్రం ప్రజలు ఆది శ్రీనివాస్ పట్ల చూపిన సానుభూతి, పోరాట పటిమకు మద్దతునివ్వడంతో తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టగలిగారు.

### 2009 నుంచే అనర్హుడిగా ప్రకటించాలి..

**- ఆది శ్రీనివాస్, ప్రభుత్వ విప్**

తప్పుడు ధృవీకరణ పత్రాలతో న్యాయస్థానాలను, ప్రభుత్వాలను మోసం చేసిన చెన్నమనేని రమేష్ బాబు వేములవాడ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిందే. నాలుగుసార్లు మోసం చేసిన గెలుపొందారు. అటువంటి రమేష్ బాబుపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి..2009 నుంచి ఆయన ఎమ్మెల్యేగా అనర్హుడుగా గుర్తించి గెజిట్ విడుదల చేయాలి.. మాజీ ఎమ్మెల్యేగా కూడా ప్రభుత్వం నుంచి ఎటువంటి లబ్ధి పొందకుండా చూడాలి. ఇప్పటికే డీజీపీకి కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. హైకోర్టు ఆదేశాల మేరకు 25 లక్షల రూపాయలు తన న్యాయవాదుల ద్వారా అందించడం జరిగింది.

# సిపిఐ బలోపేతానికి కృషి చేయాలి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** గ్రామాల్లో సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిపిఐ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అందులో భాగంగానే ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కేంద్రంలో,రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న వారిని హామీలను అమలు పరుచాలని సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని ప్రజల్లో పార్టీ పట్ల నమ్మకాన్ని కలిగించాలని అన్నారు.సిపిఐ పార్టీ ఆవిర్భవించి




వంద సంవత్సరాలు అవుతుందని,మార్క్సిజం లేనినిజం సిద్ధాంతాలతో సమ సమాజ స్థాపనే లక్ష్యంగా దోపిడీ లేని సమాజం కోసం అంతరాలు లేని వ్యవస్థ కోసం దేశంలోనే మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ పార్టీ అని నాటి నుండి నేటి వరకు కార్మిక, కర్షకుల సమస్యలతో పాటు దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతూ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం పోరాడుతున్న ఏకైక పార్టీ అని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్, మండల నాయకులు లంక అజయ్,శ్రీనివాస్ పవన్, సిద్దార్థ్, రాజయ్య, కనుకవంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంతో కలిసి పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇండ్లు నిర్మించుకుంటున్న అవుదుర్తి కళ్యాణి, అవుదుర్తి కళ, కనుకుంట్ల మహితతో మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మంజూరైన ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ అన్నారు. 100 శాతం ఇండ్లు స్లాబ్ లెవెల్ కి చేరేలా లబ్దిదారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. రెండవ దఫా లబ్దిదారుల జాబితా సిద్ధం చేయాలని, అత్యంత పేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఇసుక సరఫరా అయ్యేలా చూడాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనుపమ, ఎంపిడిఓ రాము, ఇతర అధికారులు ఉన్నారు.





**ధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన**

గంగాధర మండలం గర్షకుర్తి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. కొనుగోలు రిజిస్టర్లను తనిఖీ చేశారు. తేమయంత్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం నిర్దిష్ట తేమ శాతానికి చేరుకోగానే కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెనువెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు పూర్తయిన రైతులకు చెల్లింపులు జరిగేలా ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

**ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సందర్శన**

గంగాధర మండలం గర్శకుర్తిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ ను జిల్లా కలెక్టర్ ప్రమేలా సత్పతి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రక్తపోటు, షుగర్ వ్యాధి ఉన్న వారికి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు. వారికి అవసరమైన మందులు ప్రతినెలా అందజేయాలని తెలిపారు. అతి తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి పోషకాహార పునరావాస కేంద్రానికి పంపించాలని ఆదేశించారు. గర్షకుర్తి గ్రామంలోని మహిళలందరికీ ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ఉచిత ఆరోగ్య పరీక్షలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ, డిపిఓ స్వామి పిహెచ్సి వైద్యులు రాణి, స్వాతి పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం

**చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**

**చొప్పదండి, ఎలగందల్ టైమ్స్:** ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం గంగాధర మండల కేంద్రంలోని స్థానిక ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పూ చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని



అన్నారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణిని తొలగిస్తామని ఎన్నికలకు ముందు తమ పార్టీ మాట ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. పెండింగ్లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు కూడా మోక్షం కలగనుందని అన్నారు. రెండంతల అప్పీలు వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్, తహసిల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము పాల్గొన్నారు.

# నకిలీ ఏజెంట్లపై చర్యలు తీసుకోవాలి

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** గల్ఫ్ ఏజెంట్ల పేరిట మోసం చేస్తున్న నకిలీ ఏజెంట్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక, తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజుల సంపత్ కుమార్ కోరారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌కు చెందిన గల్ఫ్ కార్మికుడు చొప్పరి లింగయ్య భార్య రజితను ఆయన పరామర్శించారు. నెల రోజుల క్రితం దుబాయ్ కి వెళ్లిన లింగయ్య కాళ్లు చేతులు వాపు ఎక్కడంతో చేతిలో డబ్బులు లేక వచ్చే పరిస్థితి లేక తన బాధను సెల్ఫీ వీడియో ద్వారా ఇంస్టాగ్రామ్‌లో పెట్టాడు. ఈ విషయం మంత్రి పొన్నం ప్రభాకర్ కు తెలియడంతో అక్కడ ఉన్నటువంటి ఎన్నారై సంక్షేమ సంగం నాయకులను బాధిత కార్మికుడు లింగయ్య దగ్గరికి పంపించినట్లు గాజుల సంపత్ కుమార్ తెలిపారు. వారి లింగయ్య దగ్గరికి వెళ్లి ఆయనతో మాట్లాడి మనోధైర్యాన్ని కల్పించారన్నారు. ఆయనకు అవసరమైన చికిత్సను అందించి, వారం రోజుల్లో స్వదేశానికి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు వెల్లడించారు. దుబాయ్ కి పంపించి పని కల్పిస్తామన్న కంపెనీకి బదులు మరొక కంపెనీలో పనులు పెట్టిస్తున్న నకిలీ ఏజెంట్లను అరికట్టాలన్నారు. అదేవిధంగా దుబాయ్ నుండి హుస్నాబాద్ కు వచ్చిన తర్వాత చొప్పరి లింగయ్యకు అవసరమైన ఉపాధి కల్పించి డబుల్ బెడ్ రూమ్ ఇప్పించాలని స్థానిక ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరుతామన్నారు. గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోతున్న కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వెల్లడించారు.





# అక్రమాలకు పాల్పడే ప్రైవేటు పాఠశాలలపై చర్య తీసుకోవాలి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని విష్ణు, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అరవింద్ తొర్తి, అభినవ్, రాహుల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు సోమవారం కరీంనగర్ రూరల్ మండల విద్యాధికారి భద్రయ్యకు వినతి పత్రం సమర్పించారు. జిల్లాలోని అనేక ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, ఇబ్బడిముబ్బడిగా ఫీజులు పెంచుతూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నాయని వారు ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే అధికంగా వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థికభారం మోపుతున్నారని వారు పేర్కొన్నారు. అధిక ఫీజులు వసూలు చేయడమే కాకుండా తమ వద్దనే పాఠ్యపుస్తకాలు కొనాలని షరతు విధిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని వారు పేర్కొన్నారు.



# అందరికీ ఆదర్శప్రాయుడు అల్తాఫ్ అహ్మద్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** అందరికీ ఆదర్శ ప్రాయుడుగా మసులుకుంటు అల్తా అహ్మద్ ఉంటారని మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్,హెచ్ఎం బొలగం శ్రీనివాస్ అన్నారు. సోమవారం బోయిన్ పల్లి మండలంలోని స్తంభంపల్లి హై స్కూల్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అల్తాఫ్ అహ్మద్ సోమవారం ఉద్యోగ విరమణ కార్యక్రమం జరిగింది .ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ శ్రవణ్ కుమార్ , విలాసాగర్ హైస్కూల్ హెచ్ ఎం బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ తలలో నాలుకలాగా మెదులుతూ, వృత్తినిబద్ధతతో ఎంతో ఓపికగా సహనంతో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన అల్తాఫ్ అహ్మద్ సేవలు మరువలేనివని ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖంగా కొనసాగాలని వారు అన్నారు. అల్తాన్ అహ్మద్ ఉద్యోగ ప్రస్తానం 1990 మార్చి 13 నుంచి ఉపాధ్యాయులు గా చేరి వివిధ ప్రాంతాలలో పనిచేసి, మంచి పేరు ప్రఖ్యాతలు ఆయా గ్రామాల ప్రజల నుంచి పొందారని, ప్రతి ఉద్యోగి ప్రజల హృదయాల్లో నిలిచేలా విధులు నిర్వర్తించాలని అందరకు నిదర్శనమే అల్తాఫ్ అహ్మదాని వారన్నారు ఈ కార్యక్రమంలో ఇంచార్జీ హెచ్ ఎం నరోత్తంరెడ్డి, విలాసాగర్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మల్లేశం, వెంకట హనుమాన్ ,పిడి ప్రభాకర్,జూనియర్ అసిస్టెంట్ షఫీద్దీన్, సిఆర్పిలు తిరుపతి, రాంప్రసాద్ తో పాటు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయాల్లో పొన్నం ప్రత్యేక పూజలు

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ మంజుల దంపతుల 25వ పెళ్లిరోజు సందర్భంగా హుస్నాబాద్ పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దంపతులు చిత్తారి పద్మ రవీందర్ పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంచలు పంపిణీ చేసి పొన్నంపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. సోమవారం స్థానిక రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయ సన్నిధిలో సదరు వస్త్రాలను అమ్మవారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం సమావేశం ఏర్పాటు చేసి పొన్నం దంపతుల పెళ్లిరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి పంచుకున్నారు. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హుస్నాబాద్ మాజీ సర్పంచి కేడం లింగమూర్తి సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ హుస్నాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బంక చందు తదితరులతో కలిసి మున్సిపల్ కార్మికులకు చీరలు పంచలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ పై ఉన్న అభిమానాన్ని చాటుకునేందుకు పారిశుద్ధ కార్మికులకు చీరలు పంచలు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు చిత్తారి దంపతులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి రజిత మాజీ కౌన్సిలర్లు సరోజన కోమటి స్వర్ణలత సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పొన్నం వివాహ వార్షికోత్సవం

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివాహ వార్షికోత్సవ వేడుకలు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జి అమీర్ అజ్జు హాజరైనారు. అనంతరం కరీంనగర్ లోని ఒక వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కిమ్ ఫాహద్, గుర్రం వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు తాళ్లపల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అఖిల్, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్, మండల అధ్యక్షులు గట్టు ప్రశాంత్, నాయకులు పొన్నం మధు మరియు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్.. మనందరికీ దేవుడు

- దళితులకే పరిమితం చేయడం సరికాదు
- ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం
- అంబేద్కర్ చనిపోతే ఢిల్లీలో అంత్యక్రియలకు అభ్యంతరం చెప్పిన పార్టీ కాంగ్రెస్
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** భారతదేశ చరిత్రలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎదుర్కొన్న అవమానాలు మరెవరూ ఎదుర్కోలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఎన్ని అవమానాలు ఎదురైనా, అడుగడుగునా హేళనకు గురైన వాటినే సోపానాలుగా చేసుకుంటూ అనుకున్న లక్ష్యానికి చేరుకోవడంతోపాటు తన చదువునంతా సమాజ శ్రేయస్సుకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ధారపోసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. చిన్న సమస్య, అవమానాలు ఎదురైతే లక్ష్య సాధన నుండి పక్కకు తప్పుకుంటున్న నేటి తరానికి అంబేద్కర్ జీవితమే స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ ను దళిత జాతికే పరిమితం చేయాలని కాంగ్రెస్ కుట్ర చేసిందన్నారు. నిజానికి భరత జాతికి అంబేద్కర్ దేవుడని అభివర్ణించారు. ఆ మహనీయుడి చరిత్రను నేటి తరానికి తెలియజేసేందుకే సామాజిక సమరసత దినోత్సవాల పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని శుభమంగళ గార్డెన్స్ లో నిర్వహించిన 'సెమినార్' లో బండి సంజయ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, మానేరు అనంతరెడ్డి, దేవేందర్ రావు, అడవి కుమార్, డాక్టర్ గంగాధర్, రాజేందర్ రెడ్డి, సోమిడి వేణు తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ పడిన అవమానాలు ఎవరూ పడలేదని, అవమానాలను అధిగమించి ఉన్నత విద్యను అభ్యసించి సమాజ మార్పుకు తీవ్రంగా యత్నించారు. అంబేద్కర్ ను దళితులకే పరిమితం చేయాలని కాంగ్రెస్ కుట్ర చేసిందన్నారు. కానీ అంబేద్కర్ కొందరివాడు కాదని, అందరివాడు. సమాజానికి ఆరాధ్య దైవమయ్యాడన్నారు. అంతటి గొప్ప మహనీయుడి పుట్టకనుండి చనిపోయేదాకా జీవితమంతా కష్టాలే. అడుగడుగునా అవమానాలే. అత్యంత నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి తినడానికి తిండలేక అల్లాడిండు. పస్తులున్నడు. అంటరానివాడికి చదువెందుకని సమాజమంతా హేళన చేసింది. స్కూల్ వెలివేసినా, అడగడుగునా అవమానించింది. అయినా కుంగిపోలే. అదరలే. బెదరలే. అంతకంటే కసితో చదువుకున్నడు. కరెంట్ లేకపోయినా వీధి దీపాల కింద, గుడ్డి దీపాల కింద చదువుకున్నడు. ఒక్క పూట తిండి తింటూ చదువుకున్నడు. ఉన్నత విద్యకు పైసల్లేకుంటే బరోడా మహారాజ్ దగ్గర 10 ఏళ్లపాటు పనిచేస్తానంటేనే ఆ సదువుకు పైసలిస్తామంటే ఒప్పుకున్నడంటే చదువు మీద ఎంత మక్కువే అర్ధమైతది. ఇయాళ ఆ చదువే మనందరికీ దారి చూపిస్తోంది. మన జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. కాంగ్రెస్ పాలన లోనే ఎస్సీ, ఎస్టీలపై అనేక అఘాయిత్యాలు జరిగాయి. అంబేద్కర్ రిజర్వేషన్లను ప్రతిపాదిస్తే ఇది సరికాదని నెహ్రూ అన్నడు. విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని మండల్ కమిషన్ చేసిన సిఫార్సులను ఆమోదించుండా బీసీలను అవమానించింది. "రిజర్వేషన్లు మన సమాజాన్ని అస్తవ్యస్తం చేస్తాయని చెప్పడమే కాకుండా లోక్ సభలో ఈ రిజర్వేషన్లను రాజీవ్ గాంధీ తిరస్కరించారు. ఓబీసీ రిజర్వేషన్లను ప్రతిపాదించిన కాకా కలేల్కర్ కమిషన్ సిఫార్సులను కాంగ్రెస్ తిరస్కరించిందన్నారు.

# బ్లాక్ మెయిలింగ్ యూట్యూబ్ ఛానళ్లపై కఠిన చర్యలు తీసుకోండి

### కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్




**వేములవాడ, ఎలగందల్ టైమ్స్:** జర్నలిజం అనుభవం లేకున్నా యూట్యూబ్ ఛానళ్ల ముసుగులో ఇష్టానుసారం వ్యక్తిగత దూషణలు చేస్తూ కుటుంబాలపై బురద చల్లుతూ బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. వీరివల్ల నిజమైన జర్నలిస్టులకు కూడా చెడ్డపేరు వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టు సంఘాలు, ప్రెస్ క్లబ్ నిర్వాహకులు కూడా ఈ విషయంలో కఠినంగా ఉండాలని కోరారు. అదే సమయంలో ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే యూట్యూబ్ ఛానళ్లను కచ్చితంగా ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఈ విషయంపై త్వరలోనే ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని చెప్పారు. రాష్ట్రంలో జర్నలిస్టులు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న జర్నలిస్టులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. ఈసారి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది భారతీయ జనతా పార్టీయేనని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే జర్నలిస్టులందరికీ ఇండ్లు నిర్మించడంతోపాటు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ అందిస్తామని హామీ ఇచ్చారు. సోమవారం వేములవాడకు విచ్చేసిన కేంద్ర మంత్రి స్థానిక ప్రెస్ క్లబ్ (ఐజేయూ) ను సందర్శించారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి గతంలో రూ.10 లక్షల మేరకు ఎంపీ లాడ్స్ నిధులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బండి సంజయ్ ను గజమాలతో ఘనంగా సన్మానించారు. బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామక్రిష్ణ, జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, దళిత మోర్చా రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్, ఐజేయూ జిల్లా అధ్యక్షులు బండి సంతోష్ హాజరయ్యారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 303 నూతన కార్యవర్గాన్ని సోమవారం డిస్టిక్ 303 గవర్నర్ కూరాకుల భారతి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా గొట్టిముక్కుల రవీందర్, ఉప అధ్యక్షులుగా ఐరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శిగా చింతకింది శ్రీనివాస్, కోశాధికారిగా మల్కాపురం రాము, జాయింట్ సెక్రటరీగా తాండ్ర అశోక్‌రావు, లీగల్ అడ్వైజర్‌గా కూర శ్రీనివాస్ రెడ్డి, ఈవెంట్స్ ట్రెజర్‌గా కలికోట దామోదర చారి, బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కోరు కంతి శ్రీనివాసరావు, కట్ట హనుమాన్లు, పెద్దపెల్లి కనక మోహన్, శ్రీనివాస వరప్రసాద్ ఎన్నికయ్యారు. అనంతరం ప్రమాణం స్వీకారం చేశారు. కార్యక్రమానికి మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు అన్నమనేని సుధాకర్ రావు, గుడిపాటి రమణారెడ్డి, సమ్మిరెడ్డి, పెంచాల కిషన్ రావు, పంజాల గణపతి, దేవేందర్ రెడ్డి, ప్రదీప్ రావు హాజరయ్యారు.



## పని సమయం దాటినా కూలీలతో మీటింగ్



### జర్నలిస్టుల పట్ల చులకనగా ప్రవర్తించిన ఎంపీఓ

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి అన్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేటలో సోమవారం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనులను ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ప్రజలు ఉపాధి లేక ఉంటున్న సమయంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించి ఆహార లోటు లేకుండా ప్రజలకు తోడ్పడిందన్నారు. ఎండలు ఎక్కువ కొడుతున్న సమయంలో ఉపాధి కూలీలు ఉదయం అనుకూల సమయంలో వచ్చి పనులు ముగించుకొని ఎండ తీవ్రత పెరగకముందు ఇండ్లకు వెళ్లాలని సూచించారు,ఉపాధి కూలీలు భవిష్యత్ దృష్ట్యా మొక్కలు నాటితే రాబోయే తరం ప్రజలకు ఉపయోగపడుతాయన్నారు కాగా ఉదయం 7 గంటలకు పనికి వచ్చిన కూలీలు 11 గంటలకి ఇంటికి వెళ్ళాల్సింది సరిగ్గా ఆ సమయానికి అక్కడికి వచ్చిన ఎం పి ఓ రాజశేఖర్ కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ సమయం దాటి 11:40 వరకు సంభాషించారు చాలా మంది కూలీలు ఎండకి ఆకలి అవుతుంది అని అంటే నేను కూడా మీరు మండలం కార్యాలయం కీ వచ్చినప్పుడు అకాలవుతుంది అని సద్ది పట్టుకొని వెళ్తే ఎలా అని వ్యాంగంగా మాట్లాడుతూ ఒక పక్క ఎండ తీవ్రత 44 డిగ్రీలు కొడుతున్న పట్టించుకోలేదు దీని కారణంగా 12 గంటాల వరకు మిట్ట మధ్యాహ్నం మండు ఎండాలో ఉండాల్సి వచ్చింది. ఈ సందర్భంగా ఉపాధి కూలి పనుల పర్యవేక్షణలో ఉన్న ఎంపీఓ రాజశేఖర్ రెడ్డిని పనుల పర్యవేక్షణపై వివరణ కొరడానికి వెళ్లిన జర్నలిస్టులు ఎ సాగర్ ఎలగందుల టైమ్స్ రిపోర్టర్,మరో జర్నలిస్ట్ బి సంపత్ పట్ల ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి మాటలు అసహనానికి గురి చేశాయి, బాధ్యత గల అధికారి జర్నలిస్టులకు సమాచారం అందివ్వకుండా మీకు అక్రిడిషన్ ఉందా అని చులకన చేస్తూ మాట్లాడినారు దీనితో వారి పనితీరులో అహం బయటకు కనబడింది,కనీసం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులలో కూలీల కొరకు తీసుకునే జాగ్రత్తలపై సమాధానం చెప్పకుండానే అక్కడినుండి వెళ్లిపోయారు. ఇదిలావుండగా ఎంపీఓ రాజశేఖర్ రెడ్డి కూలీలకు సలహాలు సూచనలు చేస్తు సమయం దాటినా పట్టించుకోకపోవడం వలన ఎండ తీవ్రతకు గ్రామానికి చెందిన ఒక మహిళా కూలి ఎండకు సొమ్మసిల్లి పోయింది

## ప్రతి విద్యార్థికీ జీవన నైపుణ్యం తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రతి విద్యార్థికి జీవన నైపుణ్యం తప్పనిసరి అని, అప్పుడే వారు భవిష్యత్తులో వివిధ రంగాల్లో రాణించగలరని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చేపట్టిన 'జీవన నైపుణ్యం- సవాళ్లు- స్థిరత్వం' కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సర్టిఫికెట్ ప్రదానం చేశారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ జన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఎంపిక చేసిన పాఠశాలల్లో జీవన నైపుణ్యంపై వివిధ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థులతో విటమిన్ గార్డెన్ ఏర్పాటు చేసి, ఉత్పత్తిని వారి చేతే మార్కెటింగ్ చేయించామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేల రకం, విత్తన శుద్ధి, ఎరువులు, పంట రకాలు, కొలతలు అమ్మకంలో మెళకువలు, అకౌంటింగ్, బుక్ కీపింగ్ వంటి అనేక భిన్నమైన అంశాలను విద్యార్థులు నేర్చుకున్నారని తెలిపారు. గణితము, సైన్స్ టీచర్లను ఇందులో భాగస్వామ్యం చేసామని, చదువుకున్న అంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు నైపుణ్యం సాధించగలరని వివరించారు. ఈ జీవన నైపుణ్యంలోని సవాళ్లు భవిష్యత్తులో వారికి మంచి మార్గాన్ని చూపుతాయని, వివిధ రంగాల్లో రాణిస్తారని అన్నారు. లాభ నష్టాలను, ఉపాధి మార్గాలను వారు ఎంచుకునే నైపుణ్యాన్ని సాధిస్తారని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో అన్ని స్కూళ్లలోనూ లైఫ్ స్కిల్స్ కార్యక్రమాన్ని ప్రవేశపెడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జన్య ఫౌండేషన్ చైర్మన్ సురేందర్, జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కలిసిన సీనియర్ సిటిజన్స్

**కరీంనగర్ టౌన్ ఎలగందల్, టైమ్స్:** కరీంనగర్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం ను పట్టణంలోని జిల్లా పరిషత్ క్వార్టర్స్ సీనియర్ సిటిజన్స్ సెంటర్ కార్యవర్గ సభ్యులు సోమవారం తన కార్యాలయంలో కలిశారు.సీనియర్ సిటిజన్స్ కు ఉపయోగపడే వారి డే కేర్ సెంటర్ కోసం రోజువారీ దినపత్రికలు అవసరమైన పుస్తకాలు సమకూర్చాలని కోరారు.సానుకూలంగా స్పందించిన చైర్మన్ తొందరలోనే వాటిని సమకూర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.






